# వేములవాడలో కూల్చివేతలు

- ప్రధాన రహదారి విస్తరణకు రంగం సిద్ధం
- ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించిన నిర్వాసితులు
- ఇటీవలే కొందరికి పరిహారం అందజేత
- రెట్టింపు పరిహారం, ఖాళీ చేసేందుకు సమయం ఇవ్వాలని నిర్వాసితుల విన్నపం



మున్సిపల్‌కు చెందిన మటన్ మార్కెట్ సముదాయాన్ని కూల్చివేస్తుండగా చూసేందుకు వచ్చిన ప్రజలు

వేములవాడ, జూన్ 15: వేములవాడ పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణ చేపట్టేందుకు అధికారులు కూల్చివేతల కార్యక్రమానికి రంగం సిద్ధం చేశారు. మూలవాగు వంతెన నుంచి రాజన్న ప్రధాన ఆలయం వరకు 80అడుగుల మేర రహదారి విస్తరణలో భాగంగా 243మంది నిర్వాసితులు ఉన్నట్లు ఇప్పటికే అధికారులు అంచనాలు వేశారు. అయితే విస్తరణలో నివాసాలు, దుకాణాలుపోతున్న నిర్వాసితులు తమకు సరైన పరిహారం అందడంలేదని, తమకు న్యాయం చేయాలని ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించారు. అంచనాలు వేయడంలో అధికారులు తప్పిదాలు జరిగాయని, వాటిని తిరిగి అంచనా వేయడంతోపాటు తమకు పూర్తిస్థాయిలో రెట్టింపు పరిహారం అందజేయాలని కోరారు. అయితే భూసేకరణ విభాగం అధికారులు మాత్రం 15 రోజుల క్రితమే నివాసాలు ఖాళీ చేయాలని నోటీసులను జారీ చేసి అతికించారు. ఇదిలా ఉండగా శుక్రవారం నుంచి ప్రధాన రహదారి విస్తరణలో కోల్పోతున్న నిర్వాసితులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభించి ఆదివారం వరకు దాదాపు 70మందికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సేకరణ విభాగం అధికారి, వేములవాడ ఇన్‌చార్జి ఆర్డీవో రాధాబాయి అందజేశారు. శనివారం నుంచే మున్సిపల్ సిబ్బంది సోమవారం కూల్చివేతలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ తమ దుకాణాలు, ఇల్లు ఖాళీ చేయాలని ఇంటింటికి, ప్రతి దుకాణానికి తిరిగి చెప్పారు. ఆదివారం ఉదయం కూడా ప్రచారం చేశారు. తర్వాత వేములవాడ కార్యాలయానికి చెందిన మటన్ మార్కెట్ సముదాయాన్ని కమిషనర్ అన్వేశ్, జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి అన్సార్, ఏఈ నరసింహ స్వామి పర్యవేక్షణలో కూల్చివేశారు. ఒక్కసారిగి కూల్చివేతతో తాము ఎక్కడ వ్యాపారం చేసుకోవాలని కమిషనర్‌ను మటన్ మార్కెట్‌లోని వ్యాపారులు అడిగారు. రెండో బైపాస్ రహదారిలో చేపట్టనున్న షెడ్లలో మటన్ వ్యాపారుస్తుల కోసం పది దుకాణాలు కేటాయిస్తామని కమిషనర్ వారికి హామీ ఇచ్చారు.

### పట్టణంలో 144సెక్షన్

పట్టణ ప్రధాన రహదారి కూల్చివేతకు అధికారులు రంగం సిద్ధం చేశారు. పట్టణంలోని ప్రధాన రహదారిలో ప్రతి దుకాణాన్ని తిరిగి మున్సిపల్ సిబ్బంది ఇప్పటికే కూల్చివేతపై సమాచారం ఇచ్చారు. అయితే పరిహారం కూడా అందని క్రమంలో ఇప్పటికే కేసు హైకోర్టులో ఉన్నప్పటికీ కూడా అధికారులు కూల్చివేతకు సిద్ధమైనట్లుగా తెలుస్తోంది. పట్టణంలోని ప్రధాన రహదారి భూసేకరణ చట్టంప్రకారం ఖాళీచేయాలని, ఇప్పటికే నోటీసులు అందజేశామని తహసీల్దార్ విజయ ప్రకాశ్‌రావు తెలిపారు. కూల్చివేత ఉన్నందున పట్టణంలో 144సెక్షన్ విధిస్తున్నట్లు ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా 200మంది పోలీసులతో భారీ బందోబస్తు మధ్య సోమవారం కూల్చివేతలకు అధికారులు సిద్ధమవుతుండగా నిర్వాసితుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. తమకు పరిహారం ఇవ్వకపోగా, కనీసం సమయమైన ఇవ్వాలని నిర్వాసితులు వేడుకుంటున్నారు.

## సివిల్ సర్వీస్ విద్యార్థులకు శిక్షణ

ముస్తాబాద్, జూన్ 15: సివిల్ సర్వీస్ లాంగ్‌టర్మ్‌కు (ప్రిలిమ్స్, మెయిన్స్) సన్నద్ధమయ్యే అభ్యర్థులు వచ్చే నెల 25నుంచి టీజీ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో (లక్ష్మీనగర్‌కాలనీ–సైదాబాద్) నిర్వహించే శిక్షణ తరగతులను జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్లా వెంకటస్వామి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. ప్రతిభావంతులైన అభ్యర్థులను వచ్చే నెల 12న ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేస్తామన్నారు. గతంలో సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు నేరుగా టీజీ బీసీ స్టడీ సర్కిల్ సైదాబాద్‌లో ఈ నెల 16 నుంచి జూలై 7 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అడ్మిషన్ పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్, బోర్డింగ్ రవాణా కోసం నెలకు ₹5వేల స్టైఫండ్ అందిస్తామని, గ్రంథాలయ సదుపాయం కూడా కల్పిస్తామని వెల్లడించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెబ్‌సైట్‌లో (www.tgbcstudycircle.cgg.gov.in) దరఖాస్తు చేసుకోవాని సూచించారు. మరింత సమాచారం కోసం ఫోన్‌నంబర్‌ను (240-24071178) సంప్రదించాలన్నారు.

## నేటి 'ప్రజావాణి' రద్దు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, జూన్ 15: జిల్లా సమీకృత కార్యాలయ భవనంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ సమస్యలపై వినతులు ఇవ్వడానికి ప్రజలు కలెక్టరేట్‌కు రావద్దని విజ్ఞప్తి చేశారు. పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

## సంక్షేమశాఖలో పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

కలెక్టరేట్, జూన్ 15: జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయ పరిధిలో వివిధ పోస్టులకు ఆదివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం పరిధిలో మొత్తం 16పోస్టులకు ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసి, దరఖాస్తులు ఆహ్వానించారు. మొత్తం 904దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆదివారం సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఇంటర్వ్యూలు నిర్వహించారు. విద్యార్హత, పని అనుభవం, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగతా పది రకాల పోస్టులకు సోమ, మంగళవారాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీరాజం తెలిపారు.

## రామన్నకు మద్దతుగా 'చలో తెలంగాణ భవన్'

ముస్తాబాద్, జూన్ 15: ప్రభుత్వ వైఫల్యాలను ఎండకడుతున్నందుకే కాంగ్రెస్ సర్కారు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతోందని బీఆర్‌ఎస్ నాయకులు విమర్శించారు. సోమవారం ఏసీబీ కేసు విచారణకు కేటీఆర్ హాజరవుతున్న సందర్భంగా మండల నాయకులు సంఘీభావంగా ఉదయం 9గంటల వరకు హైదరాబాద్ తెలంగాణ భవన్‌కు చేరుకోవాలని మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహ్మారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్లు నరేంద్రచారి, దిలీప్, కేటీఆర్‌సేన నాయకులు పిలుపునిచ్చారు. సర్కారు తీరుకు నిరసనగా.. రామన్నకు మద్దతుగా పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరుకాలని పిలుపునిచ్చారు.

## భూ నిర్వాసితులకు చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్

కలెక్టరేట్, జూన్ 15: వేములవాడ పట్టణంలో ఆలయ రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న 20మంది నిర్వాసితులకు ఆదివారం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడలో ఇప్పటిదాకా 70 మందికి పరిహారం చెక్కులు అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఇక్కడ ఎస్‌డీసీ రాధాబాయి, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## ఏళ్ల రాంరెడ్డికి సన్మానం



ముస్తాబాద్‌లో రాంరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ముస్తాబాద్, జూన్ 15: మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త ఏళ్ల రాంరెడ్డికి తమిళనాడు రాష్ట్రంలో ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ హోసూర్ వారు డాక్టరేట్ పొందడంపై బీఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆదివారం ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఇక్కడ ముస్తాబాద్ పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు నర్సింహరెడ్డి, నాయకులు దమ్మ రవీందర్‌రెడ్డి, కట్ట బాపురావు, కిషన్‌రావు, వేణు, శ్రీనివాస్‌రెడ్డి, కాం పెల్లి శ్రీనివాస్, ఈసరి కృష్ణ ఉన్నారు.



గంభీరావుపేట/వేములవాడ టౌన్: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

# అ'పూర్వ' సమ్మేళనాలు

గంభీరావుపేట, జూన్15: మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ విద్యాలయంలో ఆదివారం పూర్వ విద్యార్థుల (1976-77లో పదో తరగతి) సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. దాదాపు 48ఏండ్ల తర్వాత వారంతా పాఠశాల వేదికగా ఒక్కటయ్యారు. ఉపాధి, ఉద్యోగాలు, పిల్లలు, కుటుంబ విషయాలపై ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు.

### 20ఏండ్ల తర్వాత ఒక్కటై..

వేములవాడ టౌన్, జూన్ 15: పట్టణంలోని ఉజ్వల హైస్కూల్‌లో ఆదివారం 20 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా (2004-05లో పదో తరగతి) ఒక్కటయ్యారు. విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాల ప్రాంగణంలో కలుసుకున్నారు. ముందుగా గురువులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇక్కడ కరస్పాండెంట్ విక్కుర్తి అరుణాద్రి, స్కూల్ డైరెక్టర్లు పంజాల వెంకటేశ్వర్లు, బాలచందర్, ఉపాధ్యాయుడు పొలాస నాగేందర్, ఎండీ రహమత్, విక్కుర్తి హేమంత్‌గౌడ్, రేగుల రాజ్‌కుమార్, మారం ప్రశాంత్, మేకల మధుకర్, పొత్తూరు జనార్దన్, ఉడుతల రాజు, కోలకాని రాజు, బడుగు సాగర్, కున్సోత్ కిరణ్, ఏదుల అశోక్, ఉప్పుల వీణ, గట్టు చిత్రలేఖ, ఏదుల రజిత, మామిండ్ల సుధా, ఇనగంటి దేవలక్ష్మి, కట్ల మమత, మిర్యాలకారి శిరీష ఉన్నారు.

ఇల్లంతకుంట,జూన్15: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల (1981-82లో ఎస్సెస్సీ బ్యాచ్) సమ్మేళనం నిర్వహించారు. 44ఏండ్ల తర్వాత నాటి మిత్రులు కలుసుకుని తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఇక్కడ బాల్యమిత్రులు దూస తిరుపతి (సిరిసిల్ల ఎంఈవో) కొయ్యడ లింగయ్య, సార నారాయణ, మల్లారెడ్డి, నారాయణ, బాలకిషన్, వెంకటరాంరెడ్డి, భాస్కర్‌రెడి ఉన్నారు.


చందుర్తి, జూన్ 15: మూడపెల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థుల (1998-1999లో ఎస్సెస్సీ బ్యాచ్) ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరికొకరు పలుకరించుకుంటూ గతస్మృతులను గు ర్తు చేసుకున్నారు. 25ఏండ్ల తర్వాత ఆత్మీ య కలయిక కార్యక్రమ నిర్వాహణకు కృషి చేసిన గోలి అరుణ్ కుమార్, బుర్ర ప్రవీణ్, రాచర్ల మోహన్, చింతలకోటి రాజును తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించా రు. తర్వాత తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను సన్మానించారు. ఇక్కడ ఉపాధ్యాయులు దండి శంకరయ్య, మొగిలి లక్ష్మణ్, శంకరయ్య, అటెండర్ ఎండీ నాజర్, విద్యార్థులు ఉన్నారు.



ఇల్లంతకుంట/చందుర్తి: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

# 'రైతు భరోసా' అందేనా?

- సీజన్ ప్రారంభమైనా అందని పెట్టుబడి సాయం
- ఆర్థిక ఇబ్బందుల్లో అన్నదాతలు
- మళ్లీ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆందోళన



పత్తి విత్తనాలు నాటేందుకు కాడెడ్ల సాయంతో అచ్చు కొడుతున్న రైతు

బోయినపల్లి రూరల్, జూన్ 15: వానకాలం సీజన్ ప్రారంభం కావవడంతో అన్నదాతలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఇప్పటికే చాలామంది దుక్కులు దున్ని విత్తనాలు నాటేందుకు సిద్ధమయ్యారు. అయితే రైతులపై పెట్టుబడి భారం పడుతోంది. గతంలో తొలి సీఎం కేసీఆర్ హయాంలో ఎకరానికి ఏడాదికి గానూ రైతుబంధు ద్వారా ₹5వేల చొప్పున రైతుల ఖాతాలో జమ చేసేవారు. దాంతో రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా సంబురంగా చేసుకునేవారు. కానీ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కారు ఏటా ఎకరానికి ₹15వేలు ఇస్తానని నమ్మించింది. తీరా అధికారంలోకి ఇచ్చాక 2024లో ఓ పసలుకు పెట్టుబడి సాయం ఎగొట్టింది. అలాగే గత యాసంగిలో కొందరికే పెట్టుబడి సాయం అందించింది. ప్రస్తుతం సీజన్ సమీపిస్తునందున ఎకరాకు ₹6వేల పెట్టుబడి సాయం వెంటనే అందించాలని రైతులు కోరుతున్నారు.

### 'సాగు' చేయాలంటే భారమే ..

వానకాలం సాగుకు సన్నద్ధమవుతున్న అన్నదాతలకు పెట్టుబడి భారంగా మారుతున్నది. సాగులో యాంత్రీకరణ పెరిగిన నేపథ్యంలో పెట్టుబడులు రెట్టింపయ్యాయి. ఏ పంట వేయాలన్న ట్రాక్టర్‌తో దున్నిస్తే ఎకరాకు ₹5వేల నుంచి ₹8వేల వరకు ఖర్చు అవుతున్నది. అలాగే విత్తనాలు, ఎరువులు, కూలీల రేట్లు పెరుగడంతో అన్నదాతలు ఆందోళనలు చెందుతున్నారు. సర్కారు సకాలంలో రైతుభరోసా జమ చేయాలని, లేదంటే వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు.

### పెట్టుబడి సాయం అందించాలి



వరి, పత్తి, కూరగాయల సాగు చేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. బీఆర్‌ఎస్ సర్కారు ఉన్నప్పుడే పంటల సాగు కోసం ముందే పెట్టుబడి ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం సక్కగా పెట్టుబడి సాయం ఇస్త లేదు. కూలీలు, ట్రాక్టర్ ధరలు పెరిగినయి. వెంటనే పెట్టుబడి సాయం అందించాలి.

*- గడ్డం రాజిరెడ్డి, రైతు కోరెం*

### మళ్లీ అప్పు చేసుడే అయ్యేట్టున్నది



ఈ ఏడాది వానలు ముందుగానే పడడంతో పత్తి విత్తనాలు పెట్టేందుకు దుక్కి దున్ని సిద్ధం చేసుకున్న. ప్రభుత్వం రైతుభరోసా సాయం అందిస్తే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తాం. కాంగ్రెస్ సర్కారు ఈ సారి కూడా రైతుభరోసా ముందుగాల వేసేటట్టు లేదు. పెట్టుబడికి మళ్లీ అప్పు చేసుడు అయ్యేటట్టు ఉన్నది.

*- గంగుల రవి రైతు, కోరెం*

## సంఘాలు-కార్యవర్గాలు

వేములవాడ, జూన్ 15: పట్టణంలో ఆదివారం రేణుకా మాత గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. అధ్యక్షుడిగా బత్తిని ఎల్లాగౌడ్, ప్రధాన కార్యదర్శిగా వెంగళ శ్రీకాంత్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా భైరగొని మల్లేశంగౌడ్, కోశాధికారిగా విక్కుర్తి అంజయ్యగౌడ్, కార్యదర్శిగా సార నర్సయ్యగౌడ్, గౌరవాధ్యక్షులుగా పొన్నం రవిచంద్రగౌడ్, పులి రాజుగౌడ్ ఎన్నికయ్యారు.

గంభీరావుపేట, జూన్ 15: దమ్మన్నపేటలో కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా అరుట్ల వెంకట్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా అరుట్ల రాజిరెడ్డి, గంగారెడ్డి, నేవూరి తిరుపతిరెడ్డి, వంగ నారాయణరెడ్డి, వంగపుల్లమ్మ రాజిరెడ్డి, రాజు, పద్మారెడ్డి, కిష్టారెడ్డి, వెంకట్‌రెడ్డి ఎన్నికయ్యారు. వీరికి మాజీ ఉపసర్పంచ్‌అంజిరెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు.

సిరిసిల్ల రూరల్, జూన్ 15: తంగళ్లపల్లి మండలం నేరెళ్లలో కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా గంధం నారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మాజీ సర్పంచ్‌కు పరామర్శ

బోయినపల్లి రూరల్, జూన్ 15: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న తడగొండ మాజీ సర్పంచ్ చిందం రమేశ్‌ను ఆదివారం ఆయన నివాసంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ చందుర్తి మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ లక్ష్మీరాములు, మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, కమల్‌గౌడ్ ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



నగదు అందజేస్తున్న సామాజిక కార్యకర్త వెంకటేశ్వర్‌రావు

ముస్తాబాద్, జూన్ 15: గన్నెవానిపల్లెకు చెందిన గిరిజనుడు రమావత్ నర్సింలు తల్లిదండ్రులు రమావత్ ఈరవ్వ-అంజనాయక్ ఆరునెలల వ్యవధిలో మృతిచెందారు. ఆదివారం బాధిత కుటుంబానికి గూడెం గ్రామానికి చెందిన చిట్నేని వెంకటేశ్వర్‌రావు తక్షణ సాయంగా ₹5వేలు అందజేశారు. ఇక్కడ బీఆర్‌ఎస్ నేత గన్నె నర్సింలు, మాజీ సర్పంచ్ కట్ట బాపురావు, పీఏసీఎస్ డైరెక్టర్ గంభీరావుపేట బాలయ్య, విద్యాసాగర్‌రావు ఉన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న నాయకులు

ముస్తాబాద్, జూన్ 15: చీకోడులో పూర్ణ కనకమల్లయ్య, పుల్లూరి శ్రీనివాస్, ఆకారం శిరీష, మదునూరి ఎల్లయ్య కుటుంబాలకు మం జూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. ఇక్కడ మాజీ ఎంపీటీసీలు పడిగు సవిత, ఆంజనేయులు, కొప్పు లక్ష్మణ్, నాయకులు కాంపెల్లి శ్రీనివాస్, ఆశ సురే శ్, పిట్ల నరేశ్, కరెడ్ల మల్లారెడ్డి, కోటగిరి దేవేందర్ ఉన్నారు.




మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత కంచర్ల రవిగౌడ్

## కేటీఆర్‌పై విమర్శలను సహించేదిలేదు

సిరిసిల్ల టౌన్, జూన్ 15: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలను సహించేదిలేదని బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత కంచర్ల రవిగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని ఐటీలో దేశానికే మార్గదర్శకంగా నిలిపిన గొప్ప నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. సిరిసిల్ల నియోజకవర్గం నుంచి ఐదుసార్లు ప్రజా ఆశీర్వాదంతో కేటీఆర్ ఎమ్మెల్యేగా గెలుపొందారన్నారు. కేటీఆర్ చొరవతో రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. బల్మూరి వెంకట్, రాజేందర్‌రెడ్డి స్థాయిని మించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మరోసారి కేటీఆర్‌పై విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు ముగ్దం అనిల్‌గౌడ్, కాసర్ల శ్రీనివాస్, ఎస్కే అఫ్రోజ్, ఎండీ అజ్జు, అనీల్, నవీన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చెత్తకుప్ప ఎత్తాలని మున్సిపల్ జవాన్‌పై దాడి



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న మున్సిపల్ కార్మికులు

వేములవాడ, జూన్ 15: చెత్తకుప్ప ఎత్తమని మాటకుమాట పెరిగి మున్సిపల్ జవాన్‌పై కార్ వాష్ యజమాని దాడి చేసిన ఘటన ఆదివారం వేములవాడ పట్టణంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. కోరుట్ల బస్టాండ్ నుంచి మల్లారం వెళ్లే రహదారిలో మున్సిపల్ సిబ్బంది రోడ్డుపై చెత్తకుప్పలను వాహనంలోకి ఎత్తుతున్నారు. ఇదే రహదారిలోని కార్‌వాష్ దుకాణం ముందు ఉన్న చెత్త కుప్పలను ఎత్తాలని యజమాని కార్మికులకు సూచించాడు. వరుసక్రమంలో వస్తున్నామని.. తర్వాత ఎత్తుతామని సమాధానం చెప్పారు. ముందుగా ఇదే ఎత్తాలని లేదంటే రోడ్డు మీద పడేస్తానని కారువాష్ యజమాని కార్మికులను దుర్భాషలాడాడు. అక్కడికి చేరుకున్న మున్సిపల్ జవాన్ మహేందర్‌పై వాగ్వాదానికి దిగి దాడి చేయడంతో అతడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు కారు వాష్ యజమానిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు పోలీసులను కోరాడు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

వేములవాడ రూరల్, జూన్ 15: అనుపురంలో బీఆర్‌ఎస్ నాయకుడు చిట్ల నారాయణ, రుద్రవరంలో పార్వతి చిరంజీవి మల్లయ్య మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను బీఆర్‌ఎస్ సీనియర్ నేత ఏనుగు మనోహర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, నేతలు మెర్గు శ్రీనివాస్‌గౌడ్, సందీప్ రెడ్డి, చిట్ల శ్రీనివాస్, రవి, అనిల్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి, ప్రశాంత్, శశి, అరవింద్, విష్ణు, హరికృష్ణ, రాజిరెడ్డి, లచ్చయ్య, ఎల్లయ్య ఉన్నారు.

## కేక్‌లు కోసి.. స్వీట్లు పంచి..



కోడి అంతయ్యకు చిత్రపటం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

సిరిసిల్ల రూరల్,జూన్ 15: తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నేత, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య జన్మదిన వేడుకలను ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కేటీఆర్‌తో ఉన్న చిత్రపటాన్ని ఆయనకు జ్ఞాపికగా అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మోతె మహేశ్, కడారి నవీన్‌రెడ్డి, ఆసాని శ్రీకాంత్‌రెడ్డి, తాటికొండ చందు పాల్గొన్నారు.

## వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి సహకారం



జేపీ రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్న గ్రామస్తులు

చందుర్తి, జూన్ 15: వీసీక్స్ డైరెక్టర్ జోగినపల్లి పృథ్వీధరావు (జేపీ రావు) పుట్టిన గడ్డపై మరోసారి మమకారం చాటుకున్నారు. మూడపల్లి గ్రామంలో తన తల్లి సుచిత స్మారకార్థం వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి ముందుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు మాజీ సర్పంచులు చిలుక అంజిబాబు, సంటి ఏసుదాసు, సంటి బాబురావు, స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ నీరటి శ్రీనివాస్, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కొన్నేండ్లుగా యునైటెడ్ స్పోర్ట్స్ క్లబ్ ఏర్పాటు చేసి, క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తూనే సర్కారు బడిలో మౌలిక వసతులు, ఆలయ నిర్మాణాలకు ఆయన కృషి చేస్తున్నారు.

## రాజన్న చెంత మంత్రి అడ్లూరి

వేములవాడ టౌన్, జూన్ 15: వేములవాడ రాజన్న ఆలయానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆదివారం రాత్రి చేరుకున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆయన స్వాగతంపలికారు. సోమవారం ఉదయం మంత్రి రాజన్నను దర్శించుకోనున్నట్లు అధికారులు తెలిపారు. ఇక్కడ ఏఎస్పీలు చంద్రయ్య, శేషాద్రినీరెడ్డి, ఆలయ ఇన్‌చార్జి ఈవో రాధాభాయి, అధికారులు ఉన్నారు.

## ప్రజల మధ్య చిచ్చుపెట్టొద్దు

కలెక్టరేట్, జూన్ 15: కొన్ని పార్టీల నాయకులు రాజకీయాల అవస రం కోసం ప్రజల మధ్య చిచ్చుపెట్టొద్దని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు రవికుమార్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా పార్టీ క్యాడర్ రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. మత, కుల వివక్షలేని సెక్యులర్ పవర్‌గా మన దేశం ఎదగాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఇక్కడ పార్టీ జిల్లా కార్యదర్శి మూశం రమేశ్‌, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోడం రమణ, మల్లారపు అరుణ్ కుమార్, జవ్వాజి విమల, నాయకులు ఉన్నారు.



మాట్లాడుతున్న బండారు రవికుమార్


నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Wanted Female Accountants, Qul: B.Com(Accounts), Exp: 2 Yrs in Tally Software, Job Location Karimnagar, Salary: 12K-15K per Month, Negotiable, Interested candidates can send resume: 8977919477 (Whatsup), email: anilcholleti.ca@gmail.com.

NTK-350007

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571

9182 777 189

WANTED LECTURERS

Applications are invited from the qualified candidates to teach the following subjects for B.Ed Course.

- Lecturers for All Subjects (M.A, M.Sc & M.Ed with 55% marks in concern Subject.
- Eligible & Interested Candidates may send their Bio-Data with all Xerox copies of certificates on or before.

17-6- 2025 10 am to 04 pm at College.

JYOTHI COLLEGE OF EDUCATION

Thandoor (V), Thangallapally (M) Rajanna Siricilla (D)

Cell: 9966494046, 9491472549, 9490865347